హక్కులు, విధులపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పౌరులంతా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా సూచించారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దాసరి సత్యనారాయణ, సెక్రెటరీ ఆర్.మహేశ్వర, ఎజిపి టి.శాంతి సుధ, అడ్వకేట్స్ ఆంజనేయులు, రామారావు, కెఆర్కె.రాజు, పి.సుధీర్, కెఎల్వి.ప్రసాద్, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో న్యాయ సేవా దినోత్సవ ర్యాలీ

చికెన్ ధరలు ఢమాల్

- కార్తీక మాసం ఎఫెక్ట్‌తో నేల చూపులు
- రిటైల్ ధర రూ.180, లైవ్ రూ.140
- నష్టాల బాటలో పౌల్ట్రీ రైతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చికెన్ ధరలు నేలను తాకాయి. రిటైల్ ధర రూ.180 కాగా లైవ్ చికెన్ రూ.140 మించడంలేదు. రైతు ధర రూ.108కి చేరింది కార్తీక మాసం ప్రభావంతో ధరలు నేల చూపులు చూస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఓ వైపు పెరుగుతున్న మేత ధరలు, విద్యుత్ ఛార్జీలకు తోడుగా కోళ్ల ధరలు నిలకడలేమి వంటి పరిణామాలు ఈ పరిశ్రమపై ఆధార పడిన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. ఏడాదిలో మూడు నెలలు పౌల్ట్రీ పరిశ్రమ ఆశాజనకంగా ఉంటుంది. మిగతా తొమ్మిది నెలల పాటు అటు ఇటుగా పరిస్థితి ఉంటుంది. దీనికి పెట్టుబడి ఖర్చు, వచ్చే ఆదాయానికి సరిపోతుండటంతో క్రమ పద్ధ అవుతుందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, దాదాపు 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. కిలో కోడి పెంపకానికి, మార్కెట్ చేరుకోవడానికి రవాణా ఖర్చు రూ.120 కాగా రైతు ధర రూ.108 నుంచి రూ.130కు మాత్రమే పరిమితమవుతోంది. కేజీ బాయిలర్ కోడి శనివారం రైతు ధర రూ.108 కాగా రిటైల్ రూ.140కి చేరింది. కేజీ చికెన్ ధర రూ.180 కాగా స్కిన్ లెస్ రిటైల్ మార్కెట్లో రూ.200 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 300 పౌల్ట్రీ ఉండగా, 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. రాష్ట్రంలో ఐదు కోట్ల కోళ్ల పెంపకం సరాసరిగా ఉత్పత్తి జరుగుతుందని అంచనాగా తెలుస్తుంది. దీనిలో 30శాతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉత్పత్తి జరుగుతుంది. ప్రత్యక్షంగా 20 వేలమంది, పరోక్షంగా మరో 20 వేల మంది మొత్తం 40 వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పరిశ్రమకు లారీ పరిశ్రమ అనుబంధంగా ఉపాధి లభిస్తుంది. రైతుల వద్ద కోళ్లను కొనుగోలు చేసి లారీ యాజమాన్యాలు ఒడిశా, బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే బీహార్, బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో అక్కడ ప్రభుత్వాలు ప్రోత్సాహం ఫలితంగా పౌల్ట్రీ ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఈ ప్రభావం జిల్లాలోని పౌల్ట్రీ పరిశ్రమపై గోరుచుట్టుపై రోకలి పోటు లా మారింది. గత రెండేళ్లుగా కోళ్ల ఫారాలలో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు. ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవటం రాబడి క్రమ క్రమంగా తగ్గిపోవటమే కారణమని రైతులు చెబుతున్నారు.

కోడి పిల్ల ధర రూ.35 కాగా లేబర్ ఛార్జీ రూ.6,మెడిసిన్ ఖర్చు రూ.10, కరెంట్ బిల్లు రూ.1, పరిపొట్టుకు రూ.5,ఇతర ఖర్చులు రూ.3, ట్రేడర్ తరుగుదల కింద రూ.40, మొత్తంగా రెండు కిలోల కోడి పెంపకానికి రూ.240 ఖర్చు అవుతోంది.కిలో లైవ్ కోడి రూ.130 చొప్పున విక్రయిస్తే కొంత మేర ఆశాజనకంగా ఉన్నట్లేనని రైతులు చెబుతున్నారు. కోళ్ఫాంలో 10వేల కోళ్లను పెంచితే కోడికి(2కిలోలు) రూ.240 చొప్పున రెండు నెలలకు సుమారు రూ.24లక్షల ఖర్చుఅవుతోంది. కోళ్ల పెంపకానికి మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18వేల నుంచి రూ.25వేలు, సోయా రూ.50వేల నుంచి రూ.80వేలకు పెరిగింది. దీంతో దాణా ఖర్చు రెట్టింపైంది. అదే స్థాయిలో కోడి ధర పెరగకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.సాధారణంగా రెండు కిలోల కోడిగా ఎదిగేందుకు రెండు నెలల సమయం పడుతుంది. ఈ కాలంలో కోడి మూడున్నర కిలోల దాణా తింటుంది. కిలో దాణాకు రూ.60 వ్యయం అనుకుంటే, మూడున్న ర కిలోలకు రూ.210 వరకు ఖర్చు వస్తుంది. దీంతో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు.

కొత్త బ్యాచ్‌లు వేయలేదు

చికెన్ ధరలు ఏడాదిలో ఒకటి లేదా రెండు నెలలు మాత్రమే గిట్టుబాటు ధర వస్తుంది. మిగిలిన కాలమంతా నష్టాలు తప్పటంలేదు. ప్రస్తుతం లైవ్ కేజీ రూ.108 చొప్పున కొనుగోలు జరుగుతుంది. వీటి పక్కలో ధరలు ఇంకా నేలను తాకే అవకాశాలు లేకపోలేదు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక తెలుగు పౌల్ట్రీ రంగం నష్టపోవటంతో పాటు అనుబంధ వ్యాపారాలపైనా ప్రభావం చూపుతోంది. ఉపాధి దెబ్బతింటోంది.

- కె.శ్రీనివాసరావు, చికెన్ హోల్‌సేల్ వ్యాపారి

అమలాపురంలో ప్రజా పోరు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా పోరు జయప్రదానికి పిలుపు

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 8 నుంచి 15 వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమలాపురంలో స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం నందు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కారెం వెంకటేశ్వరరావు మాట్లా డుతూ దేశవ్యాప్తంగాను రాష్ట్రంలోనూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈ ప్రజా పోరును నిర్వహిస్తున్నామన్నారు. అన్ని మండ లాల్లోనూ నిరసన కార్యక్రమాలు, నవంబర్ 14న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తు న్నామని తెలిపారు. రోజురోజుకీ పెరుగుతున్న ధరలు తగ్గించాలని, మహిళలు, పిల్లలపై దళితులపైనా అత్యాచారాలు నియంత్రించాలని, విద్యుత్ ఛార్జీల పేరుతో ట్రూఅప్ ఛార్జీలు ప్రజలపై భారం మోపకూడదన్నారు. మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగించకూడదని, బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. ప్రజలు ఇబ్బంది కలిగే చోట్ల మద్యం షాపులను తొలగించాలన్నారు. తక్షణం ఉచిత ఇసుకను ప్రజలందరికీ అందుబాటులో తీసుకురావాలని సంవత్సరానికి మూడు సిలిండర్లు, ఉచిత గ్యాస్‌ను అర్హులైన తెల్ల రేషన్ కార్డు పేదలందరికీ తక్షణమే అందించాలన్నారు. రోడ్లు మంచినీళ్లు, డ్రైనేజీలు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, టిట్కో ఇళ్లు లబ్ధిదారులకు అందించే తదితర సమస్యల పైన ఈ జిల్లాలో ప్రజలందరినీ కదిలించి నవంబర్ 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.కృష్ణవేణి, జి.దుర్గాప్రసాద్, ఎం.బలరాం, టి.నాగ వరలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు కె.ప్రణీత్, శశి, శంకర్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.యానాం రవ్వ ప్లాంటు వద్ద ఆందోళన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ ఆ గ్రామస్తులు శుక్రవారం రవ్వ ప్లాంట్ వద్ద ఆందోళన నిర్వహించారు. రవ్వ ప్లాంట్ యాజమా న్యమైన వేదాంత కంపెనీ అధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు గ్రామస్తులు ప్రయత్నించగా అందుకు వేదాంత కంపెనీ అధికారులు సుముఖత చూపకపోవడంతో ప్లాంట్ గేట్ వద్ద ధర్నాకు దిగారు.ప్లాంట్ లోని కార్మి కులను ప్లాంట్ నుంచి మధ్యాహ్నం భోజనానికి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. వేదాంత కంపెనీ అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేద న్నారు. దీంతో వేదాంత ఐఎం.మైలవఘానన్, ఎఒ సోమన్‌దేవ్ లు ఆందోళనకారుల వద్దకు వచ్చి చర్చలు జరిపేందుకు ప్రయత్నించారు. దీంతో వేదాంత అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు సహకారం లేకుండా మీరు ఇక్కడ కార్యకలాపాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రామస్తులను అభివృద్ధిని విస్మరించాలని చూస్తే ఆందోళనను తీవ్ర స్థాయిలో ఉధృతం చేస్తామని హెచ్చారు. అనంతరం వేదాంత అధికారులు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తీసుకున్నారు. తమ డిమాండ్లను పది రోజుల్లో పరిష్కరించాలని ఆందోళన కారులు హెచ్చరించారు. ఆందోళనలో మాజీ సర్పంచ్ లంకే భీమరాజు, గ్రామ పెద్దలు జోగి రాజా, అయితాబత్తుల రాజశేఖర్, పలచోళ్ళ బుజ్జి,రేవు తిరుపతిరావు, మన్నె వెంకన్న, అయితాబత్తుల అజయ్ సింగ్, పండు సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

వేదాంత అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎస్.యానాం గ్రామస్తులు

వంతెన పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పి.గన్నవరం

గంటి పెదపూడి లంక- ఉడిముడి లంక మధ్య వశిష్ఠ గోదావరిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఏషియన్ ఇన్ఫ్రెక్షన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు నిధులతో రూ.49.50 కోట్లతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరి శీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అన్యం రాంబాబు, పి.గన్నవరం తహశీల్దార్, ఎంపిడిఒలు పల్లవి, కెవి.ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ కొండలరావు, అసోసియేట్ ఇంజినీర్స్ ఎంటర్ ప్రైజస్ కాంట్రాక్టర్ పిఎస్.రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

బిసి సమగ్ర కుల గణన చేపట్టాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో బిసి సమగ్ర కుల గణన సర్వే చేపట్టాలని ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమలాపు రంలోని ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిసి కుల సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు. సూర్యనారాయణ మాట్లాడుతూ బిసిలకు ఎస్‌లు మాదిరి రాజ్యాంగ రక్షణ కావాలని గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి సిఎం వైఎస్.జగన్ దష్టికి అప్పటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ విజ్ఞప్తిచేశారన్నారు. అప్పటి సిఎం జగన్ బిసి కులగనన సర్వేకి ఆమోద ముద్ర వేశారన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి సమగ్ర కుల గణన సర్వే జరుగుతుందని అదే మాదిరిగా తక్షణమే ఏపీలో చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో బిసిలకు 50 శాతం మించి ఉద్యోగాలు ఇవ్వా లన్నారు. ప్రయివేటు విద్యా సంస్థల్లో బిసి పిల్లలకు ఉచిత సీట్లు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థల్లో దామాషా ప్రకారం బిసిలకు రాజకీయ పార్టీలు కేటాయింపు జరగాలని డిమాండ్ చేశారు. వచ్చే జనవరిలోపు బిసి సమగ్ర కులగణన చేపట్టకుంటే ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కోనసీమ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, శెట్టిబలిజ నాయకులు కుడుపూడి త్రినాథ్, బిసి నాయకులు దండుమేను రూపేష్, మానేపల్లి నాగమల్లేశ్వరరావు, కాలే వెంకటేశ్వరరావు, భరణకాన బాబు,ఆశపు రవిశంకర్, ముంగర ప్రసాద్, తాళబత్తుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు

- కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్
- జిల్లాలో ఇసుక రీచ్‌ల నిర్వహణకు టెండర్ల నమోదు
- 12 రీచ్లకు 59 దరఖాస్తులు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని 12 ఇసుక రీచ్ ల నందు పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 12 ఇసుక రీచ్ ల నందు ఇసుక మాన్యువల్ తవ్వకం, లోడింగ్, నిల్వకేంద్రం వద్దకు రవాణా, నిల్వ కేంద్రం వద్ద వాహనాల్లో ఇసుకను లోడ్ చేయడానికి ఆహ్వానించిన సీల్డ్ టెండర్ల టెక్నికల్ బిడ్‌లను పూర్తి పారదర్శకతతో మూల్యాంకనం చేయాలని బిడ్‌ల ఎవల్యూయేషన్ కమిటీని ఆయన ఆదేశించారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇసుక బిడ్‌ల మూల్యాంకన కమిటీతో సమావేశమై టెక్నికల్ బిడ్ మూల్యాంకనంపై సభ్యులకు దిశనిర్దేశం చేశారు. బిడ్స్ మూల్యాంకన కమిటీ లో జిల్లా ఆడిట్ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా, జిల్లా మైన్స్ అధికారి, జిల్లా ఆర్అండ్‌బి అధికారి, జిల్లా ఇరిగేషన్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, ఎన్ఫోర్స్మెంట్ అధికారితో కూడిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆత్రేయపురం మండలం లో అంకంపాలెం, నార్కేడిమిల్లి, పులిదిండి, వద్దిపర్రు-1, వద్దిపర్రు-2, ఆత్రేయపురం ,రావులపాలెం మండలంలో పొడగట్లపల్లి-1, పొడగట్లపల్లి-2, ఊబలంక, ఆలమూరు మండలంలో ఆలమూరు, కపిలేశ్వరపురం మండలంలో కపిలేశ్వరపురం, తాతపూడి మొత్తంగా 12 ఇసుక రీచుల నందు 2025 మార్చ్ 14 వరకు ఇసుకను మాన్యువల్గా తవ్వడం, లోడింగ్ చేయడం నిల్వకేంద్రం వద్దకు రవాణా నిల్వ కేంద్రం వద్ద వాహనాలలో లోడ్ చేయుట కొరకు నవంబర్ 7 సాయంత్రం 5 గంటల వరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించామన్నారు. 12 రీచ్లకు గాను 59 అప్లికేషన్స్ వచ్చాయన్నారు. 59 అప్లికేషన్లకు సంబంధించి ముందుగా టెక్నికల్ బిడ్‌లను మూల్యాంకనం చేస్తామన్నారు. టెక్నికల్ బిడ్‌ల్లో అన్ని పెరామీటర్లను పరిశీలించి అర్హత సాధించిన వారి ఫైనాన్షియల్ బిడ్‌లను తెరవడం జరుగుతుందన్నారు. బిడ్‌ల మూల్యాంకన కమిటీ టెండర్లు వేసిన 59 అప్లికేషన్లకు సంబంధించి టెక్నికల్ పారామీటర్లను క్షుణ్ణంగా పరిశీలించి సాంకేతికంగా అర్హత సాధించిన వారి జాబితాను తయారుచేసి నవంబర్ 12 మంగళవారం నాటికి సమర్పించాలన్నారు. సాంకేతిక బిడ్ లో భాగంగా టెండర్ డాక్యుమెంట్ కు సంబంధించిన ఫీజు, బిడ్ సెక్యూరిటీ మొత్తాన్ని డిడి రూపంలో చెల్లించడం, దరఖాస్తుదారుడు రిజిస్టర్ అయిన కంపెనీ లేదా పార్ట్నర్షిప్ ఫర్మ్ లేదా సొసైటీ అయి ఉండి ఈఎస్ఐ రిజిస్ట్రేషన్ నెంబర్, ప్రావిడెంట్ ఫండ్ నెంబర్ కలిగి ఉండడం, చివరి మూడు ఆర్థిక సంవత్సరాల్లో సంబంధిత బిడ్డర్లు మూడు కోట్ల టర్నోవర్ కలిగి ఉన్నారా లేదా, గడచిన మూడు సంవత్సరాలలో ఏదో ఒక ఏడాదిలో సంబంధిత బిడ్డర్ మూడు కోట్ల నెట్వర్త్ కలిగి ఉన్నారా లేదా గతంలో మైనింగ్ సివిల్ వర్క్స్ చేసి ఉన్నారా లేదా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర రాష్ట్ర పబ్లిక్ సెక్టార్ యూనిట్లచే బ్లాక్ లిస్ట్ అవ్వకుండా ఉండడం, మైన్స్ శాఖకి లేదా ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కి ఎటువంటి మినరల్ రెవెన్యూ బకాయిలు లేకుండా, గతంలో మైనింగ్, సివిల్ ,ఎర్త్ వర్కులలో మొత్తం గా కలిపి గత మూడు ఆర్థిక సంవత్సరాలలో 2.5 లక్షల క్యూబిక్ మీటర్ల మేర పని చేసి ఉన్నారా లేదా అనే అంశాలను పరిశీలించి వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు సమర్పించారా లేదా అంశాలను పరిశీలించాలని తెలిపారు. సాంకేతికంగా అర్హత సాధించిన వారి ఫైనాన్షియల్ బిడ్ లను మంగళవారం ఓపెన్ చేసి అతి తక్కువగా కోట్ చేసిన వారికి రీచ్ లను నిర్వహించడానికి అనుమతులు ఇస్తామని తెలిపారు. సమావేశ అనంతరం కలెక్టర్ దరఖాస్తుదారుల సమక్షంలో టెండర్ డాక్యుమెంట్లు ఉన్న బాక్సును ఓపెన్ చేసి టెక్నికల్ బిడ్‌లను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జియాలజిస్ట్ ఎల్ వంశీధర్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్, జిల్లా ఆడిట్ అధికారి ఎవివి.సత్యనారాయణ, ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ పి.శివరామకష్ణ, అంబాజీపేట సబ్ రిజిస్టర్ యు జగన్మోహన్‌రావు, ఆర్అండ్‌బి డిఇ ఇ బివిఎస్.వర్మ, ఇరిగేషన్ డిఇ ఆర్.నాగేంద్ర కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



సూర్యవర్మను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

'జి.వేమవరం' హైస్కూల్‌కు క్రీడా పరికరాల అందజేత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.వేమవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల కు నడింపల్లి సూర్యవర్మ రూ.65వేలు విలువచేసే క్రీడా పరికరాలను హైస్కూలు హెచ్ఎం సలాది వెంకట్ నారా యణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యవర్మ మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి విద్యార్థులు సాఫ్ట్ బాల్ నుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడా కారులకు ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తు న్నారని, సరైన క్రీడా సదుపాయాలు లేక పోవడం వల్ల ఇంకా కొంత మంది క్రీడాకారులు వెనకబడి పోతున్నారని అన్నారు. వారు క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో ఈ క్రీడా పరికరాలు అందజేశామని అన్నారు. అనంతరం సూర్యవర్మను ఘనంగా సత్కరించారు. పాఠశాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు జి.కళావతి, పీడీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగ రామప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు సూర్యవర్మను అభినందించారు.

నేడు పాఠశాలలకు వర్కింగ్ డే

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రెండవ శనివారం ఈ నెల 9న జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు పనిచేస్తాయని డిఇఒ షేక్ సలీం భాషా శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు డివైఇఒలు మరియు ఎంఇఒ లు అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో తుఫాను మరియు భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలకు సెలవులు ఇచ్చారన్నారు. ఆ సెలవులకు కాంపెన్సేటరి గా రెండవ శనివారం వర్కింగ్‌డేగా ప్రకటించామని పేర్కొన్నారు. అన్ని యాజమాన్య పాఠశాలలు శనివారం పని చేయవలసిందిగా ఆయన సూచించాం

కేదార్లంకలో వైద్య సేవలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కేదార్లంక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం 104 వైద్య సేవలు నిర్వహించారు. వానపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య పరీక్షల్లో డాక్టర్ ఎస్.నిహారిక షుగర్, బిపి తదితరు వ్యాధులకు సంబంధించి రోగులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఎఎన్ఎం పల్లాలమ్మ, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యుత్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - అమలాపురం

విద్యుత్ ధరల పెంపుదలపై కాంగ్రెస్‌పార్టీ నిరసన తెలిపింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు నాయకత్వంలో శుక్రవారం అమలాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ఒకేసారి రూ.6,072 కోట్ల భారాన్ని సామాన్య ప్రజలపై మోపిందన్నారు. యూనిట్ ధర రూ.1.90 నుంచి రూ.2.70 పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు న్నామన్నారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని తప్పి ప్రజలను మోసం చేసిందని , పెంచిన విద్యుత్ చార్జీలు వెం టనే తగ్గించాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గిం చాలని లేకపోతే గ్రామస్థాయిలో ప్రజలతో కలిసి ఉద్యమించి అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ అయితా బత్తుల సుభాషిణి, మాజీ పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృ ష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి డెలిగేట్ మాచవరం శివన్నారాయణ, రామచం ద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోట శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

అమలాపురంలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

మహిళా సంరక్షణ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

ప్రజాశక్తి - కొత్తపేట

ఎదురయ్యే సమస్యలను విద్యార్థినులు సమర్ధవంతంగా ఎదుర్కోవాలని రావులపాలెం సిఐ సిహెచ్.విద్యాసాగర్ సూచించారు. కొత్తపేట సిద్ధార్థ జూనియర్ కళాశాల శతాబ్ది డిగ్రీ కళాశాల్లో డిఎస్‌పి వై.గోవిందరావు ఆదేశాల మేరకు మహిళా సంరక్షణపై శు క్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కళాశాలల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ అధ్యక్ష తన నిర్వహించిన కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. సిఐ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు ముందుకు వెళుతున్న నేటి తరుణంలో మహిళలు స్వీయ రక్షణలో కూడా ముందుకు నడవాలన్నారు. ప్రస్తుతం నేర ప్రవృత్తి సమాజంలో ఎక్కువగా ఉందని అన్నారు. భ్రూణ హత్యలు మొదలుకొని ఈవ్‌టీజింగ్, మహిళలపై అఘాయిత్యాలు, సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టి మానసికంగా కృంగదీయడం, భౌతికంగాదాడి, అత్యాచారాలు చేయడం జరుగుతున్నాయన్నారు. వీటిని బాలికలు, యువత, మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు అన్ని విషయాలను తల్లిదండ్రులతో పంచుకోవాలన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా రిపోర్ట్ చేయాలన్నారు. 100, 112 ఫోన్ చేసి రిపోర్ట్ చేస్తే వెంటనే చర్యలు చేపడతామని సిఐ తెలిపారు అలాగే ఎస్ఐ సురేంద్ర మాట్లాడుతూ కొత్తపేట లో మహిళా పోలీసులు ఒక టీంగా ఏర్పడి బాలికలు, యువతులపై జరిగే నేర ప్రవృత్తిని అరికట్టేందుకు పనిచేస్తోందన్నారు. అలాగే మండలంలో గ్రామాల్లో కూడా మహిళా సం రక్షణకు టీమ్లు ఏర్పరిచినట్లు తెలిపారు. కళాశాలల ప్రిన్సి పల్ నాగమోహన్ మాట్లాడుతూ సిఐ విద్యాసాగర్, ఎస్ఐ సురేంద్ర వంటి అధికారులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా ర్థులు లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో కళా శాలల ఎఒ రెడ్డి సత్యనారాయణ, సీనియర్ అధ్యా పకులు జి.శ్రీను, ఎన్.జయరాజు, డాక్టర్ వివి విఎస్.సుబ్బారావు, అధ్యాపక ఆఫీస్ సిబ్బంది, మహిళ హెడ్ కానిస్టేబుల్ అమరావతి, గ్రామ పోలీసులు కృష్ణ సింధు, మహాలక్ష్మి, లక్ష్మీతేజస్వి, శిరీష దేవి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సిఐ, ఎస్ఐ, ప్రిన్సిపల్, విద్యార్థినిలు

దీపం పథకంపై అపోహలొద్దు : తహశీల్దార్

ప్రజాశక్తి - అంబాజీపేట

దీపం పథకంపై అనుమానాలు, అపోహలు వద్దని అంబాజీపేట తహశీల్దార్ జె.వెంకటేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపం పథకాని సంబంధించిన నిబంధనలపై ఆమె అవగాహన కల్పించారు. వినియోగంలో ఉన్న గ్యాస్ కనెక్షన్ ఆధార్‌తో అనుసంధానపై తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 లోపు ఎప్పుడైనా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చన్నారు. మొదటి సిలిండర్ కొత్తగా పొందినవారు 2025 ఏప్రిల్ నుంచి మార్చి 2026 మధ్యలో పొందవచ్చున్నారు. ఆధార్ లింకుగాని, ఇకెవైసి చేయించుకోలేనివారు గ్యాస్ ఏజెన్సీ వద్ద చేయించుకోవాలన్నారు. ఒక కుటుంబంలో ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉంటే ఒక కనెక్షన్ కు మాత్రమే అర్హులన్నారు. ఈ పథకంలో లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఏర్పడితే 1967(పిజిఆర్ఎస్)కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. భారత గ్యాస్ ఏజెన్సీ లో 22,112 కనెక్షన్లు పరిగణంలో ఉన్నాయన్నారు. ఇకెవైసి డెలివరీ బాయ్ ఇంటి వద్దనే చేస్తారని అన్నారు.

జె.వెంకటేశ్వరి, తహశీల్దార్

దోమల నిర్మూలనకు శానిటేషన్

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకుర్రు గ్రామపంచాయతీ ఏరియాలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో శు క్రవారం దోమల నిర్మూలనకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడస కుర్రుపాలెంలో దోమల నివారణ నిమిత్తం ఎబిట్ స్ప్రే యింగ్ చేయించారు. దోమలు నిర్మూలనకు ప్రతి ఒక్క రూ ఇంటి పరిసరల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవలని ప్రజలకు సూచించారు.

హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్

నేరాలు ఘోరాలు

రెండు గేదెలు అపహరణ

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం దుళ్ల గ్రామంలో బేదంపూడి రామకృష్ణకు చెందిన మకాంలో రెండు గేదెలు, రెండు దూడలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని పోయినట్లు కడియం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బి.నాగదుర్గాప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రు వంతెన వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగాచ మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ రోడ్డు ప్రమాదంలో మామిడికుదురు మండలం దొడ్డవరం గ్రామానికి చెందిన కాండ్రేకుల సత్యనారాయణ సంఘటనా స్థలంలో చనిపోయాడు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా అతనిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారని అమలాపురం సిఐ పి.వీరబాబు, అల్లవరం సబ్ ఇన్‌స్పెక్టర్ హరీష్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

చోరీ కేసుల్లో నిందితుని అరెస్టు చేసిన రూ.5 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నఉట్ట కాకినాడ రూరల్ సిఐ డిఎస్ చైతన్య కృష్ణ తెలిపారు. ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు. అతడిని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపరాఉ. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్ఐ కె.వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలో రాచపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి బాలిక కిడ్నాప్ కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు సిఐ సూర్య అప్పారావు తెలిపారు. బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పెదిరెడ్డి కృపారాజు తన కూతురు, కొడుకుతోపాటు రోజూ స్కూల్‌కు ఆటోలో తీసుకు వెళుతూ బాలికకు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడని సిఐ తెలిపారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు గోకవరం రోడ్డులో ఉన్న పోలవరం కాలువలో దూకి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సత్యవేణి పేటకు నక్కా ఏసమ్మకు తొలుత ఒక వ్యక్తితో వివాహం అయ్యింది. అనంతరం వారు విడాకులు తీసుకున్నారు. జగ్గంపేటకి చెందిన వెలుగుల వీరదుర్గా ప్రసాద్, ఏసమ్మ ప్రేమించి వివాహం చేసుకుని జగ్గంపేటలో ఉంటున్నారు. ఈ నెల 6న ఏసమ్మ తన భర్తను సినిమాకు తీసుకెళ్లమంది. సమయం అయిపోయింది తర్వాత వెళ్దాం అని చెప్పగా ఏసమ్మ కోపగించింది. అనంతరం ఆమె కనిపించకపోవడంతో శుక్రవారం గోకవరం రోడ్డులో ఉన్న పోలవరం కాలువలో ఏసమ్మ మృతదేహాన్ని గుర్తించారు. తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు.

21 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

రాచపల్లి జంక్షన్ వద్ద 21 కేజీల గంజాయితో ఒక యువకుని అరెస్టు చేసినట్టు సిఐ బి.సూర్య అప్పారావు తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన కోలా మణికంఠ గంజాయినిరవాణా చేస్తుంటాడని తెలిపారు. ఈ గంజాయిని ఒడిషా అటవీ ప్రాంతం నుండి హైదరాబాద్‌కు తరలిస్తూ శుక్రవారం జాతీయ రహదారి రాచపల్లి జంక్షన్ వద్ద పట్టుబడ్డట్టు తెలిపారు.

కేన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశకి- కాట్రేనికోన

స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.లిఖిత ఆధ్వర్యంలో సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'అందరికీ క్యాన్సర్ పరీక్షలు' అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిద్ధార్థ డిగ్రీ కళాశాల నుంచి గేటు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిహెచ్ఒ ఎం.శ్రీహరి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అందరూ ముందస్తు గా పరీక్షలు చేయించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా కాపాడవచ్చునని అన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.రవి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.నాగరాజు, డాక్టర్ నీలిమ, పలువురు అధ్యాపకులు, పిహెచ్‌సి వైద్య సిబ్బంది పావని, ప్రత్యూష , ఫణికుమార్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో ఆధార్ క్యాంప్ ను పరిశీలిస్తున్న ఎంఇఒ

విద్యార్థులకు ఆధార్ క్యాంపుల ఏర్పాటు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు, కపిలేశ్వరపురం, జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిఎస్‌డబ్ల్యుఎస్ సిబ్బంది విద్యార్థులకు ఆధార్ క్యాంపులు నిర్వహించారు . కేవలం పాఠశాల జూనియర్ కళాశాలల విద్యార్థుల కోసం నిర్వహించే ఈ క్యాంపుల్లో విద్యార్థుల యొక్క పుట్టిన తేదీ, పేరు మార్పులు చేసుకోవచ్చ న్నారు . విద్యార్థి ఆధార్ అప్డేషన్ చేసే సమయంలో విధిగా ఆ విద్యార్థి తల్లి లేదా తండ్రి ఉండాలన్నారు. వారి యొక్క బయోమెట్రిక్ తీసుకుంటారన్నారు. త్వరలో అంగర, మాచర, ఉన్నత పాఠశాలల్లో ఈ క్యాంపులు ప్రారంభం కానున్నట్లు ఎంఇఒ కె.తాతారావు తెలిపారు. వల్లూరు ఆధార్ క్యాంప్‌ను ఎంఇఒ తాతారావు, కపిలేశ్వరపురం ఆధార్ క్యాంప్‌ను డివైఇఒ ఫణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్ల పరిష్కారానికి 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - యంత్రాంగం

తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు జిల్లాలోని మండలాల్లోని తహశీల్దార్లు, ఎంపిడిఒలకు శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. వివరాలు ఇవి..

మామిడికుదురు: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. తహశీల్దార్, ఎంపిడిఒలకు 104 శుక్రవారం వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా జీతాలు రావట్లేదన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డీఈఓ లకు జిఒ నెంబర్ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. 104 వైద్య సేవలు ప్రభుత్వమే పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్స్ ద్వారా నిర్వహించడం వలన కేవలం రూ.50 వేల ఖర్చుతో నిర్వహించి ప్రజల ధనము వధా కాకుండా చేయాలన్నారు. అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, అలాగే 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ సిస్టమ్ ప్రకారం జీతాలు వేయాలన్నారు. డి ఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్ట్‌లో పెట్టాలని తదితర సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో ఎం.జగ్జీవన్‌రావ్, వి. సత్యనారాయణ, ఎం.అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న104 ఉద్యోగులు

కొత్తపేట: 104 డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. కొత్తపేట మండలం శుక్రవారం తహశీల్దార్, ఎంపిడిఒకి 104 ఉద్యోగులు జిల్లా కమిటీ మెంబర్స్ (డ్రైవర్స్) నక్క గోపి, భార్గవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. **అల్లవరం :** 104 ఉద్యోగులను సమస్యలను పరిష్కారం కోసం తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 104 ఉద్యోగులు డి.పూర్ణ కుమారి, ఎం.దయచారి, కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లవరం మండలం తహశీల్దార్ నరసింహరావు, ఎంపిడిఒ బి.కృష్ణమోహన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించిలని, ఉద్యోగులకు అరబిందో యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తమ సమస్యలు పరిష్కరించి 104 ఉద్యోగుల కు న్యాయం చేయాలని కోరారు. **రామచంద్రపురం:** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రామచంద్రపురం మండలంలో పనిచేస్తున్న 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఒ కె.పద్మజ్యోతి కి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్, సభ్యులు కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా జీతాలు రావట్లేదన్నారు. **అంబాజీపేట:** సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 104 ఉద్యోగులు శుక్రవారం తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ఎంపిడిఒ జివి.సరోవరరావు, లకు వినతి పత్రాలు అందజేశారు. మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని తదితర సమస్యలు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా 104 సంఘం, అంబాజీపేట 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్తపేట తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

రామచంద్రపురం ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న 104 ఉద్యోగులు

అల్లవరం ఎంపిడిఒ కృష్ణమోహన్‌కు వినతి పత్రం అందజేత

కలెక్టర్‌ను కలిసిన అభ్యర్థులు

ప్రజాశక్తి - అమలాపురం

వికాస వారి ద్వారా ది అమలాపురం కళాశాల్లో జరిగిన ఉద్యోగ మేళాలో పానాసోనిక్ కంపెనీ లో సెలెక్ట్ అయి ఉద్యోగంలో చేరడానికి సిద్ధపడిన అభ్యర్థులందరూ శుక్రవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపికైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారంతా కష్టపడి ఉద్యోగం చేయాలని, పనిచేస్తూ ఇంకా పై స్థాయికి ఎలా ఎదగాలో నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు, జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలలోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నందు శుక్రవారం ప్రిన్సిపల్ టి. గంగాభవాని అధ్యక్షతన మహిళా సంరక్షణ పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్ కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చైతన్య వంతులైనపుడే సమాజంలో మార్పు సాకారం అవుతుందన్నారు. బాలికలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తక్షణమే తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చి ముందు జాగ్రతగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మరో అతిథి ఎస్ఐ జ్వాలా సాగర్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే దగ్గరలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం అందిస్తే, అట్టి వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బ ంది, మహిళా కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SAYYAPARAJU PRUDHVI RAJU, S/o. S.SUBBA RAJU, D.No. 4-148, Opposite Surya Chandra School, Sethanagaram Mandal, China Kondepudi, E.G.District, A.P. I have changed my name from **SAIPARAPU PRUDHVI RAJU** (Old Name) to **SAYYAPARAJU PRUDHVI RAJU** (New Name). Hence forth Iam being called **SAYYAPARAJU PRUDHVI RAJU,** S/o. S.Subbaraju for all purpose.

ఇసుక కోసం వెళ్లి ముగ్గురు మృతి

మరొకరు గల్లంతు, తూర్పు లక్ష్మీపురంలో తీవ్ర విషాదం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అడ్డతీగల మండలం బొంగరాలపాడు గ్రామం వద్ద ఏలేరు కాలువలో ఇంటి నిర్మాణానికి ఇసుక తవ్వడానికి వెళ్లిన ముగ్గురు మృతి చెందారు. మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన వీరమళ్ల భూషణం ఇంటిని నిర్మించుకుంటున్నాడు. దీని కోసం ట్రాక్టర్‌తో ఇసుక తెచ్చుకునేందుకు బొంగరాలపాడుకు వీరమళ్ల భూషణం, అతని కుమారుడు వీరమళ్ల జయబాబు, మేనల్లుడు తాళ్లూరు మండలం లక్ష్మీదేవరపల్లికి చెందిన వి.చిన్నగొంతియ్య, తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన చింతా శ్రీనివాస్ మరో వ్యక్తి కలిసి వెళ్లారు. ఇసుక లోడు చేస్తుండగా గమేళా కాలువలో కొట్టుకుపోయింది. గమనించి వారు గమేళా కోసం ఆలోచించకుండా ఐదుగురూ ప్రవాహంలోకి దిగారు. ఒక వ్యక్తి తప్పించుకోగా భూషణం(52), జయబాబు(26), వి.చిన్న గొంతియ్య(30), చింతా శ్రీనివాస్(16) గల్లంతయ్యారు. బంధువులు,

మృతుల కుటుంబాలను ఓదారుస్తున్న ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ

స్థానికులు గజ ఈతగాళ్ల సహాయంతో అడ్డతీగల పోలీసులు గాలింపు చేపట్టారు. జయబాబు, చిన్న గొంతియ్య, శ్రీనివాస్ మృతదేహాలను గుర్తించారు. వీరమళ్ల భూషణం ఆచూకీ ఇంకా తెలియరాలేదు. చీకటిగా ఉండటంతో సహాయ చర్యలు కష్టతరంగా మారాయి. ఘటనా స్థలానికి ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ, రంపచోడవరం ఎంఎల్ఎ మిరియాల శిరీష, ఐటిడిఎ అధికారులు చేరుకున్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ఎంఎల్ఎ తెలిపారు. గల్లంతైన భూషణానికి భార్య లక్ష్మి, ముగ్గురు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడు జయబాబు ఈ ఘటనలో మృతి చెందాడు. మరో మృతుడు శ్రీనివాస్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది.

మృతులు

శ్రీనివాస్

గొంతియ్య

జయబాబు

గేర్ సెంటర్లో మద్యం షాప్ వద్ద విచారణ చేపట్టిన సిఐ

మద్యం షాపు తొలగించాలనే ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన గేటు సెంటర్లో పౌర జీవనానికి అసౌకర్యం కలిగేలా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం షాపును ఇక్కడి నుంచి తొలగించాలని కముజు రాంబాబు మరికొందరు స్థానికులు ప్రజాపరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్‌కుమార్ శుక్రవారం రాత్రి విచారణ చేపట్టారు. స్థానిక ఎస్ఐ అవినాష్‌తో గేటు సెంటర్లో షాపువద్దకు చేరుకున్న సిఐ అక్కడ మద్యం అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మద్యం షాపు వల్ల ఇక్కడ కుటుంబాలు జీవించడానికి ఇబ్బందిగా ఉందని, మహిళలు, పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని సిఐకు వివరించారు. అయితే ఇక్కడ షాపు వల్ల ఇబ్బంది ఉన్నా తాము ప్రభుత్వ లైసెన్స్ షాపును మార్చలేమని ఈ సమస్యపై కలెక్టర్‌కు నివేదిస్తామని ఆయన చెప్పారు.

'నివేదికలో అవాస్తవాలు పేర్కొన్నారు'

అయితే కలెక్టర్‌కు నివేదించిన రిపోర్టులో కాట్రేనికోన ఎస్ఐ అవాస్తవాలు పేర్కొన్నారని ఫిర్యాదు దారుడు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఏ విధమైన న్యూసెన్సు, అల్లర్లు లేవని తెలపడమే కాకుండా షాపు లైసెన్స్‌దారు కుంటముక్కల సాయి ప్రసాద్‌తో 2015 నుండి తనకు పాత గొడవలు ఉన్న కారణంగా ఫిర్యాదు చేసినట్లు తప్పుడు నివేదిక ఇవ్వడం పట్ల రాంబాబు అభ్యంతరం తెలిపారు. సాయి ప్రసాద్ అనే వారు ఎవరో తనకు తెలియదని, ఇటీవల కొత్తగా పెట్టిన మద్యం షాపుతో పాటు పక్కనే అనధికారికంగా లూజుమద్యం అమ్మకాలు నిరోధించాలని మాత్రమే ఫిర్యాదు చేశామన్నారు. సమస్యను తప్పు దోవ పట్టించేలా పోలీసు అధి కారులు తప్పుడు విచారణ నివేదికలు ఇవ్వడం పట్ల స్థానికులు నిరసన తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు నిష్ప క్షపాతంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. అవస రమైతే న్యాయ పోరాటం చేస్తామని కూడా వారు హెచ్చరించారు.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామానికి చెందిన కొల్లూరి దయారత్నం, W/o. శివరామకృష్ణకు చెందిన శెటిల్‌మెంట్ దస్తావేజు పడిపోయినది. **సర్వే నెం. 34-1 లో య. 0.05 ట్లు** సంబంధించిన దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం తీసుకొని వెళ్ళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలుపగలరు.

సెల్: 99121 43124

ఆలమూరు ఎజిపిగా విద్యా ప్రసన్న బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యా ప్రసన్న, ఎజిపి

స్థానిక న్యాయస్థానం ఎజిపిగా(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ప్రముఖ లాయర్ బూసి విద్యా ప్రసన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎజిపిగా కొనసాగిన లాయర్ నామాల శ్రీనివాసు నుంచి సంబంధిత రికార్డులను ఆమె తీసుకున్నారు. పేదలు, మహిళా పక్షపాతిగా, బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా, వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న బూసి విద్యా ప్రసన్న ఎజిపిగా నియమితులవ్వడంపై పలువురు ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలిపారు. .

పోలింగ్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

మండలంలోని ఈ నెల 21న కాలేరు ఉపఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారి, తహశీల్దార్ పి.చిన్నారావు శుక్రవారం పోలింగ్ అధికారులకు, పోలింగ్ అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నియమావళి, పాటించాల్సిన పద్ధతులు ,ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై వివరించారు .

వాడపల్లిలో కార్తీక శనివారాలు లఘు దర్శనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో నాలుగు శనివారముల యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా రద్దీ దష్టా వేదాశీర్వచనం రూ.1,116, మరియు విశిష్ట దర్శనం రూ.200 టిక్కెట్ల ద్వారా అనుమతించు యాత్రికులను లఘు దర్శనం ద్వారా అనుమతిస్తున్నట్లు ఆలయ డిసి నల్లం చక్రధరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నేడు 2 వ శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో యాత్రికులు లక్షకు పైగా వస్తారని అంచనా మేరకు ఆలయ అధికారులు దర్శనాలను మార్పు చేశారు. అలాగే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు

ఉపకరణాల శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిటిఆర్ కళ్యాణ మండపం నందు ఎఎల్ఐఎంసిఒ సంస్థ శుక్రవారం ఏర్పాటు చేసిన వికలాంగులకు ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని ఎంపిడిఒ టి.వెంకటాచార్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరానికి నియోజకవర్గ పరిధిలోని ముమ్మిడివరం రూరల్ మరియు అర్బన్, కాట్రేనికోన, ఐ.పోలవరం మరియు తాళ్లరేవు మండలాల నుంచి హాజరైన సుమారు 528 మంది వికలాంగులకు వైద్య బందం పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా ఉపకరణాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒలు డిఎల్ఎస్ శర్మ(ఐ.పోలవరం), ఎస్ వి.చలం (కాట్రేనికోన), కె.సత్యనారాయణ (తాళ్లరేవు), ముమ్మిడివరం నగర పంచాయతీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ పివి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సివి.రామన్ జయంతి

ప్రజాశక్తి - అమలాపురం

భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన మహనీయుడు సర్ సివి.రామన్ జయంతిని స్థానిక సర్ సివి.రామన్ పాఠశాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు మాట్లాడుతూ శాస్త్రవేత్తగా సర్ సివి.రామన్ సేవలు చిరస్మరణీయమన్నారు. మహోన్నత వ్యక్తి పేరుతో మన పాఠశాల ఉండటం మనకు గర్వకారణమన్నారు. మన పాఠశాలకు సర్ సివి.రామన్ అనే ప్రగతిశీలి ప్రతిభావంతుని పేరు పెట్టి మనందరినీ గర్వపడేలా చేసిన రవణం రాంబాబును ఈ సందర్భంగా మనం మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె.పెద్దిరాజు, హెచ్ఎం జి.శ్రీనివాసరాజ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్వామివారి చిత్రపటం అందజేస్తున్న సిబ్బంది

పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి పూళ్ళకు చెందిన బొండాడ కస్తూరి కుమారుడు బొండాడ సుబ్బరాజు రూ.1.01,116 శుక్రవారం విరాళం అందించారు. ఈ మొత్తాన్ని నిత్యాన్నదాన సత్రంలో ఆలయ అధికారులకు అందజేశారు.దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేశారు.

కార్మిక సంక్షేమానికి కృషి : మంత్రి సుభాష్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కార్మిక సంక్షేమ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పల్లిపాలెంలో టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ స్వగహం నందు శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమానికి మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చెల్లి అశోక్, శాంతి కుమారి దంపతులు మంత్రి సుభాష్‌ను దుశ్శాలువాతోఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, పిల్లి నాగరాజు, గొల్లపల్లి గోపి, గోదాసి గణేష్, తొత్తరమూడి జ్యోతి బాబు, మట్టపర్తి రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభిమానికి సైకిల్ బహూకరణ

రామచంద్రపురం: నియోజవర్గం లోని ముచ్చిమిల్లి గ్రామానికి చెందిన టిడిపి అభిమాని గంజా రమణ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాడు. ఆయనకు పార్టీపై ఉన్న అభిమానంతో కాలినడకన కార్యక్రమాలు హాజరవుతారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ టిడిపి సింబల్ సైకిల్‌ను బహుమతిగా రమణ ఇంటి వద్ద అందజేశారు. సైకిల్ అందుకున్న రమణ మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. తన ఎంతో సంతోషంగా ఉందని పార్టీ సింబల్ ఉన్న సైకిల్‌ను బహూకరించిన మంత్రికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించు కోవాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కె.గంగవరం మండల పరిషత్ అధ్యక్షులు పంపన నాగమణి అన్నారు. మండలంలోని శివల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఒవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్న ప్రసంగించారు. భూ సరిహద్దు వివాదాలపై రైతులు వ్యవసాయ దారులు సమస్యలను నివత్తి చేసుకొనేందుకు ఈ సదస్సులు

ప్రసంగిస్తున్న ఎంపిపి నాగమణి

ఉపయోగపడతాయన్నారు. సదస్సులో సర్వే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలోని గడియారం స్థంభం దగ్గరలో ఉన్న గంగరాజు ఫంక్షన్ హాల్ నందు రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్‌పి అస్మ ఫర్హీన్ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సుమారు 350 మంది సదస్సులు పాల్గొన్నారు.. అస్మ ఫర్హీన్ పలు అంశాలను వివరించారు. అమలాపురం డిఎస్‌పి పిఎస్‌ఆర్‌కె. ప్రసాద్ ప్రజలు అందరూ చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. అమలాపురం తహశీల్దార్ కిషోర్ బాబు ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లో బాధితులకు వివిధ రకాల నేరాల్లో లభించే పరిహారాలు గురించి వివరించారు. తదనంతరం ఆన్లైన్ ఎగ్జామ్స్ నిర్వహించిన అత్యధిక మార్కులు వచ్చిన వారికి మెమొంటోలు బహూకరించారు. అవగాహనా సదస్సు అనంతరం ఈ సదస్సులో ప్రసంగించిన వక్తలు అందరిని అడిషనల్ ఎస్‌పి సిఐడి (రాజమహేంద్రవరం) సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిఐడి డిఎస్‌పి శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ IV వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 669/2019

Between:

దూళ్ళ వరలక్ష్మి -వాది

AND

మాదారపు విజయకుమార్, ప్రైవేటు ఎంప్లాయి, S/o. (లేటు) సుబ్రహ్మణ్యం, తిమ్మాపురం గ్రామం, కాకినాడ రూరల్ మండలం. -ప్రతివాది

మీకు పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపించినను సదరు నోటీసులు మీరు బుద్ధిపూర్వక ముగానే నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ది. **13-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు.** సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల పై నెంబరు దావాలో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

సిహెచ్.శ్రీనివాసకుమార్
అడ్వకేటు, పిఠాపురం
సెల్: 9759269999

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ

ఓ.పి. నెంబర్ 241/2023

Between:

గుండుపల్లి వీర వేణి @ వినయరత్నం -పిటిషనర్

మరియు

గుండుపల్లి దీనరాజు, తండ్రి: కామరాజు, వయస్సు 37 సం||రాలు, ఇంటి నెంబర్: 4-105, రామేశ్వరం, పెదపూడి మండలం, కాకినాడ, కాకినాడ జిల్లా. -రెస్పాండెంట్

సదరు పై నెంబర్ విడాకుల కేసులో మీరు రెస్పాండెంట్ అయ్యి ఉన్నారు. పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా మీరు కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా **ది. 19-11-2024వ సం|| తేదీన వాయిదా అయి ఉన్నది.** కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

కారిపల్లి శ్రీరామచంద్రమూర్తి
కాకినాడ పిటిషనర్ తరపు న్యాయవాది
9-11-2024 కాకినాడ, సెల్: 8019991957

వ్యవసాయ భూమి తాలూకా ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, వేగాయమ్మపేట శివారు, కుందాలమ్మ చెరువు కాపురస్తులు చొల్లంగి వెంకట రాజు (లేటు) కుమారుడు చొల్లంగి వెంకట రామారావు కుందాలమ్మ చెరువు మా ఇంటి పని పరిశీలించుకుని తిరిగి ఇంటికి వెళుచుండగా ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దకు వచ్చేసరికి నాయొక్క దస్తావేజులు మరియు నాభార్య శ్రీమతి చొల్లంగి సుదర్శిని యొక్క దస్తావేజులు ఒరిజినల్ బ్యాగ్ పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. నా యొక్క బ్యాగ్ (దస్తావేజులు నెం.1 చొల్లంగి వెంకట రామారావు S/o. వెంకటరాజు మరియు నా భార్య దస్తావేజులు 1) నెం. 2025/2001, 2) నెం. 2024/2001 గలవి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

చొల్లంగి వెంకట రామారావు
S/o. వెంకటరాజు, డో.నె. 5-15
కుందాలమ్మ చెరువు, వేగాయమ్మపేట గ్రామ పంచాయతీ
రామచంద్రపురం మండలం
డా|| బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ నెం.9959187037

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట

E.P. 2/2021, O.S. 110/2010

Between:

గంజి సత్యనారాయణ, వగైరా *-DHr /వాదులు*

మరియు

సమయమంతుల వెంకటేశ్వరరావు, వగైరా *-JDrs /ప్రతివాదులు*

To:

JDr-3: సమయమంతుల తపస్వి ఆండాళ్, W/o. వెంకటేశ్వరరావు, హిందూ, 28 సం||లు, గృహిణి, డో.నెం. 6-50, ర్యాలి గ్రామం, ఆత్రేయపురం మండలం, కోనసీమ జిల్లా.

మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 02-12-2024వ తారీఖున ఉదయం గం|| 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 9849564708